www.aksharamtelugudaily.com
సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
శుక్రవారం 10 నవంబర్ 2023 పేజీలు : 8




## సిరిసిల్లలో ఐదోసారి కేటీఆర్ నామినేషన్..

మంత్రి కేటీఆర్

పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే..

# సత్వరమే తెలియజేయాలి




- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
- సి విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదుపై 100 నిమిషాలలో చర్యలు
- 80 ఏళ్ల పైబడ్డ వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం
- 13 రకాల అత్యవసర సిబ్బందికి పోస్టల్ ఓటింగ్ కేంద్రం ఏర్పాటు
- పోలింగ్ కేంద్రాలు, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, సి విజిల్ యాప్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించిన జిల్లా కలెక్టర్

*జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే రాజకీయ ప్రతినిధులు వెంటనే తెలియజేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.* గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పోలింగ్ కేంద్రాలు, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, సి విజిల్ యాప్ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి లో ఉన్న పోలింగ్ కేంద్రాల వివరాలను రాజకీయ పార్టీలకు అందిస్తున్నా మని, పోలింగ్ కేంద్రా ల పేర్లు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు స్థలంపై అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని ఎన్నికల కమిషన్ కు నివేదించడం జరుగుతుందని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో 1500 కంటే అధికంగా ఓటర్లు ఉంటే అదే స్థలంలో ఆక్సిలరీ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సమయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఉండే ఫిర్యాదుల పరిష్కారానికి సి విజల్ యాప్ ను విస్తృతంగా వినియో గించుకోవాలని కలెక్టర్ సూచించారు.

పెద్దపల్లి ప్రతినిధి,
అక్షరం న్యూస్



## ఐటీ దాడులు కలకలం..

పొంగులేటి క్యాంపు కార్యాలయం వ్యాపార సంస్థలపై, ఇంటిపై ఏకకాలంలో ఐటీ అధికారుల దాడులు

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / అక్షరం న్యూస్ :** ఖమ్మం జిల్లా ఐటి శాఖ అధికారుల దాడులు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ మారింది. ఒకపక్క సమాచారం మేరకు ఐటీ శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయలు, ఇళ్ల పై ఏకధాటిగా దాడులు చేస్తున్న నేపథ్యంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నామినేషన్ దాఖలు ప్రక్రియ ఎలా ఉంటుందో అని రాష్ట్రం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఐటి అధికారులు సోదాలు చేస్తున్న సమయములో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం నగరంలోని తన ఇంట్లో ఉన్నప్పుడే అధికారులు వచ్చారని అభిమానులు చెబుతున్నారు. అయితే తెల్లవారుజామున నుంచి అధికారులుకు పొంగులేటికీ ఖమ్మం జిల్లా ఐటి శాఖ అధికారుల దాడులు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ మారింది.

కొండల తవ్వి ఎలుక కూడా

## పట్టుకోలేకపోయారు..

ఐటి దాడులపై పొంగు లేటి కామెంట్స్...



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / అక్షరం న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కక్ష కట్టారు అన్నారు. నాపై నా బంధువుల ఇళ్లపై, సంస్థలపై ఐటీ దాడులు చేస్తున్నారని తెలిపారు. ఖమ్మంలో తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ నారాయణపురంలో 83 ఏళ్ల నా తల్లి నివాసం ఉంటున్న ఇంట్లో ఎంత బీభత్సం చేయాలో అంత బీభత్సం చేశారో అని అన్నారు. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టుకోలేకపోయారని అన్నారు. 29 చోట్ల సోదాలు జరిపితే రెండు చోట్ల ముగిశాయని చెప్పారు.తన వద్ద భారీగా డబ్బులు ఉన్నాయని ఏదో దుష్ప్రచారం చివరికి లక్ష రూపాయలు కూడా పట్టుకోలేకపోయారని అన్నారు. ఖమ్మం వెళ్ళు నారాయణపురంలో తనిఖీలు చేసి మిగతా2 లో..




## వ్యూహాత్మకంగా ఎంట్రీ ఇచ్చిన నల్ల..

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),అక్షరం న్యూస్:** ఒక దశలో సిట్టింగ్ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే కు ధీటుగా ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎదిగిన నల్ల మనోహర్ రెడ్డి, అనూహ్య పరిణామాల తో బి.ఆర్.ఎస్.ను వీడి రెబెల్ గా బరీ లో దిగే పరిస్తితులు నెలకొనడం తో పెద్దపల్లి నియోజక వర్గం లో బి.ఆర్.ఎస్.కు ఎదురు దెబ్బ తగిలిందని చెప్పవచ్చు.నల్ల మనోహర రెడ్డి కు ఉన్న అభిమానులు గతం లో బి.ఆర్.ఎస్. కు చెందిన వారే. ఇప్పుడు నల్ల స్వతంత్ర అభ్యర్థిగా పోటీ లో ఉంటే, బి.ఆర్.ఎస్.కార్యకర్తల్లో చీలిక మిగతా2 లో..

- తారుమారైన రాజకీయ సమీకరణాలు
- గందర గోళం లో సర్వేలు

## పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే..

# సత్వరమే తెలియజేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు 100 నిమిషాలలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను అదనంగా అవసరమైన చోట ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికలలో విద్వేష ప్రసంగాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, ఇతర ఉల్లంఘనలపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుని ఫోన్ నెంబర్ ఎవరికి తెలియదని, వివరాలు గోప్యంగా ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. భారత ఎన్నికల కమిషన్ 80 ఏళ్లు పై పడ్డ వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, దీనికోసం మన జిల్లా వ్యాప్తంగా మూడు నియోజకవర్గాల పరిధిలో దాదాపు వెయ్యి మంది దరఖాస్తు చేసుకున్నారని, రిటర్నింగ్ అధికారి ద్వారా వీరి వివరాలు రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేస్తామని తెలిపారు. నవంబర్ 18న బ్యాలెట్ పేపర్ ముద్రణ జరుగుతుందని, అనంతరం రిటర్నింగ్ అధికారి సదరు వృద్ధులకు, దివ్యాంగుల ఓటర్ల ఇంటి నుంచి ఓటు హక్కు స్వీకరించేందుకు బృందాలను వీడియోగ్రఫీ తో కలిపి పంపుతారని, రాజకీయ పార్టీల ప్రతినిధులు సైతం హాజరు కావచ్చు అని కలెక్టర్ తెలిపారు.

భారత్ ఎన్నికల కమిషన్ 13 రకాల అత్యవసర సేవా విభాగంలో పనిచేసే వారికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు కల్పించిందని వీరి కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద తేదీలను నిర్ణయించి, ఆరోజు పోస్టల్ ఓటింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, సదరు వివరాలు రిటర్నింగ్ అధికారి అందజేస్తారని తెలిపారు.

ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులకు సైతం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉంటుందని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది మొదటి దశ రాండ్యమైజేషన్ పూర్తయిందని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రెండవ దశ పూర్తవుతుందని, 3వ దశ ర్యాండమైజేషన్ చేసి అధికారులు, సిబ్బందిని పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయిస్తామని అన్నారు.

ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన విఐపి ప్రచారం కోసం హెలిప్యాడ్ వినియోగించుకోవడానికి 48 గంటల ముందు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఈ సమీక్షలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డిటి ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యూహాత్మకంగా ఎంట్రీ ఇచ్చిన నల్ల..

(మొదటి పేజీ తరువాయి)

రావడం, దాంతో పాటు ఓట్లు కూడ చీలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. నియోజక వర్గం లోని అన్నీ గ్రామాల్లో నల్ల మనోహర్ రెడ్డి కు అభిమానులు ఉన్నారనేది జగమెరిగిన సత్యం. ముఖ్యంగా గ్రామీణ యువత తో పాటు పెద కుటుంబాల్లో మనోహర్ రెడ్డి కు మంచి పట్టు ఉంది. ఏ పదవి లేకున్నా ప్రజలకు ఏ సమస్య వచ్చిన ముందుండి సహాయ సహకారాలు అందిస్తాడని, ఎప్పుడు పిలిచినా ఏమి ఆశించకుండా సేవ చేస్తారనే బలమైన టాక్ ఉంది. వాస్తవంగా కూడ నల్ల మనోహర్ రెడ్డి రాజకీయం ఇతర నాయకుల కంటే భిన్నంగా ఉంటుంది. మద్యాన్ని వ్యతిరేకిస్తారు, క్రీడలను ప్రోత్సహిస్తారు, విద్యావంతుడు, నిగర్వి, మృధు భాషి, సౌమ్యులు, సేవా గుణం కలిగిన నిస్వార్ధ ప్రజా నాయకుడిగా నియోజక వర్గం లో తన రాజకీయ వ్యతిత్వాన్ని తన దైన శైలిలో ఏర్పాటు చేసుకున్నారు. బి.ఆర్.ఎస్.సిట్టింగ్ ఎమ్మెల్యే కె మళ్ళీ సీటు కేటాయించడం తో నల్ల మనోహర రెడ్డి



అభిమానులు నిరాశ కు గురయ్యారు. అనంతరం గ్రామ గ్రామాల్లో నల్ల మనోహర రెడ్డి కు మద్దతు ప్రకటిస్తూ కుల సంఘాలు,యువత పెద కుటుంభాలు, తీర్మానాలు చేసి ఎన్నికల బరీ లో నిలువాలని నల్లా మనోహర్ రెడ్డి పై ఒత్తిడి తీసుకు రావడం తో ఎన్నికల బరీ లో కి దిగారు. గురువారం రోజు తన నామినేషన్ వేసి ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించారు, నల్ల నామినేషన్ తో నియోజక వర్గ అంచనాలు,అన్నీ తారు మారు కానున్నాయి, నల్ల మనోహర్ రెడ్డి కు ఉన్న ఫాన్ ఫాలోయింగ్ ను ఏ మాత్రం తక్కువ అంచనా వేయడానికి వీలులేధు. ప్రముఖంగా పోటీ పడుతున్న పార్టీలలో ఒక పార్టీ ను వెనక్కి నెట్టి ఆ స్థానం లో చేరే అవకాశాలు కూడ లేక పోలేధు. నెంబర్ వన్,నంబర్ టు, నంబర్ త్రీ,అనే అంచనాలు మారాయి, ఇప్పుడు ఎవరు ఏ స్థానం లో ఉన్నారో చెప్పడం కాస్త కష్టమే. ఎక్కువ శాతం ప్రజలు ఎటు వైపు మొగ్గు చూపుతారానేధి ఫలితాల వరకు వేచి చూడాల్సిందే.



(మహమ్మద్ యూసుఫ్ అలీ)

## కమీషనరేట్ సాయుధ దళ (ఆర్మడ్ రిజర్వ్) పోలీసులతో
## దర్బార్ కార్యక్రమం నిర్వహించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి





**కరీంనగర్ జిల్లా బ్యూరో,09 నవంబర్ (అక్షరం న్యూస్):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో గల జాన్ విల్సన్ ఓపెన్ థియేటర్ నందు గురువారం నాడు సాయుధ దళ పోలీసులలోని పలు విభాగలకు చెందిన అన్ని స్థాయిల అధికారులు మరియు సిబ్బందితో కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి, ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్నందున విధులపట్ల చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. సమర్థవంతమైన సేవలను ప్రజలకు అందించడం ద్వారానే పోలీసు శాఖతోపాటు,జిల్లాకు గుర్తింపు లభిస్తుందన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల సమయంలో నిర్వహించే విధుల్లో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎదుర్కొనుటకు పూర్తి సంసిద్ధంగా ఉండాలన్నారు. విధులు నిర్వహించుటలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రాబోవు రోజుల్లో ప్రత్యేక విధులు, చెకపోస్ట్ , పికెట్స్, అబ్సర్వర్ లకు వ్యక్తిగత భద్రత సిబ్బందిగా మరియు పలు ముఖ్యమైన విధులు కేటాయించబడతాయని, వాటిని నిర్వహించుటకు సిద్ధంగా ఉండాలన్నారు. నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించుటలో తమవంతు సహకారం అందించాలన్నారు. చేసే ప్రతి మంచి పనికి రివార్డు అందజేస్తామన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పరిపాలన సి.రాజు, ఏసీపీ (ఏ ఆర్), ప్రతాప్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సురేష్, రజనీకాంత్, శ్రీధర్ రెడ్డి, శేఖర్ బాబు, పలు విభాగాలకు చెందిన డాగ్ స్క్వాడ్, బాంబు నిర్వీర్య బృందాలు, మోటార్ ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ సిబ్బంది, సాయుధ దళ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ఐదోసారి కేటీఆర్ నామినేషన్..

**రాజన్న సిరిసిల్ల బ్యూరో/(అక్షరం న్యూస్):** సిరిసిల్ల నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.నామినేషన్ దాఖలు కంటే ముందు కేటీఆర్ ప్రగతి భవన్‌లో ప్రత్యేక పూజలు చేశారు. నామినేషన్ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి కేటీఆర్, గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. సిరిసిల్లలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. తామే అభ్యర్థి అన్నంత ధీమాతో ప్రజల్లోకి వెళ్లారని, నాలుగుసార్లు తనను గెలిపించారని, ఈసారి కూడా అదే ఉత్సాహంతో తనను గెలిపిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. సిరిసిల్ల ఎమ్మెల్యేగా తాను ఏం చేశాను అనే విషయాన్ని ఇంటింటికీ ప్రగతి నివేదిక రూపంలో పంపిస్తున్నానని చెప్పారు. ఏ ఊరికి తన వల్ల ఏం ఉపయోగం జరిగిందనే విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నానని అన్నారు కేటీఆర్. గతంలో 50 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సిరిసిల్లకు ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. ప్రజలు కూడా ఇదే విషయంలో ఆలోచన చేయాలన్నారు. వారు చేయలేనిది తొమ్మిదిన్నరేళ్లలో తాము చేసి చూపించామన్నారు. కేసీఆర్ గొంతు నొక్కాలనే అజెండాతో రాహుల్ గాంధీ, నరేంద్రమోదీ.. తెలంగాణపై దండయాత్రగా వస్తున్నారని దాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు కేటీఆర్. మనలో మనకు ఉన్న అసంతృప్తులను మనమే చక్కబెట్టుకుంటామని, ఢిల్లా నేతలకు, గుజరాత్ నేతలకు పెత్తనం ఇవ్వొద్దన్నారు. ఒకనాటి కాకతీయ సామ్రాజ్యం, ఇప్పుడు కర్నాటకకు సామంత రాజ్యం కావాలా..? అని సూటిగా ప్రశ్నించారు కేటీఆర్.“కరెంట్ కావాలా కాంగ్రెస్ కావాలా.. కన్నీళ్లు కావాలా నీళ్లు కావాలా.. స్కీములు కావాలా కాంగ్రెస్ స్కాములు కావాలా” అని ప్రశ్నించారు ఈ సమావేశంలో జిల్లా, మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ దాడులు కలకలం...

(మొదటి పేజీ తరువాయి)

ఒకపక్క సమాచారం మేరకు ఐటీ శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయలు, ఇళ్ల పై ఏకధాటిగా దాడులు చేస్తున్న నేపథ్యంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నామినేషన్ దాఖలు ప్రక్రియ ఎలా ఉంటుందో అని రాష్ట్రం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఐటి అధికారులు సోదాలు చేస్తున్న సమయములో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం నగరంలోని తన ఇంట్లో ఉన్నప్పుడే అధికారులు వచ్చారని అభిమానులు చెబుతున్నారు. అయితే తెల్లవారుజామున నుంచి అధికారులుకు పొంగులేటికీ సహకరించినట్లు సమాచారం. అయితే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలో సోదాలు చేస్తున్నప్పటికీ ఆయన మాత్రం భారీ ర్యాలీతో తన అభిమానుల మధ్య నామినేషన్ దాఖలు చేయడానికి బయలుదేరారు. ఓపక్క ఐటీ దాడులు మరో పక్కనామినేషన్ ప్రక్రియ అంటూ అభిమానులు చెప్పడం కొంత ఆసక్తిగా మారింది. ఇది ఏమైనా ఇలాంటి సమయంలో ఇలాంటి చర్యలు పాల్పడటం సరే, ఇది కాదని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సహకరించినట్లు సమాచారం. అయితే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలో సోదాలు చేస్తున్నప్పటికీ ఆయన మాత్రం భారీ ర్యాలీతో తన అభిమానుల మధ్య నామినేషన్ దాఖలు చేయడానికి బయలుదేరారు. ఓపక్క ఐటీ దాడులు మరో పక్కనామినేషన్ ప్రక్రియ అంటూ అభిమానులు చెప్పడం కొంత ఆసక్తిగా మారింది. ఇది ఏమైనా ఇలాంటి సమయంలో ఇలాంటి చర్యలు పాల్పడటం సరైనది కాదని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కొండల తవ్వి ఎలుక కూడా పట్టుకోలేకపోయారు..

(మొదటి పేజీ తరువాయి)



డాక్యుమెంట్లు తీసుకొని నా సతీమణి నా కుమారుడు నా తమ్ముడి ని ఐటీ అధికారులు వారి కారులో హైదరాబాద్ తీసుకెళ్లారు అని చెప్పారు. నా అనుచరుల రియాక్షన్ భయపడి నన్ను హైదరాబాద్ తీసుకెళ్లకుండా నన్ను ఇక్కడే వదిలేసి వెళ్లారు. షెడ్యూల్ ప్రకారం నన్ను ప్రచారాన్ని కూడా వెళ్ళనివ్వలేదని అన్నారు. కాంగ్రెస్, లో చేరే రోజు తనకు ఇలాంటి దాడులు జరుగుతాయని తనకు తెలుసు అని అన్నారు. కార్యకర్తలనుకాపాడుకుంటామని తెలిపారు. తప్పు చేయలేదు కాబట్టే నేను ధైర్యంగా ఉన్నానని అన్నారు. ఐటి దాడులు చూస్తుంటే కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని స్పష్టంగా అర్థం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ నామినేషన్ ప్రక్రియలు అడ్డుకునేందుకుబి ఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని ఇది సిగ్గుతో తలవంచుకోవాల్సిన విషయమని అన్నారు. అధికారం నుండి లక్షలాది కోట్లను దోచుకుంటున్న బిఆర్ఎస్ నేతలను వదిలేసి పదేళ్లు అధికారానికి దూరంగా ఉన్నా ఐటీ దాడులు చేస్తున్నారని తెలిపారు.

## మట్టి నమూనా పరీక్షలపై అవగాహన



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 09 అక్షరం న్యూస్:** హైదరాబాదులోని స్కూల్ అఫ్ అగ్రికల్చర్ సైన్సస్ మల్లా రెడ్డి యూనివర్శిటీ కి చెందిన 7 గురు బీఎస్సీ వ్యవసాయ విద్యార్థులు గురువారం రామగిరి మండలం కల్వచెర్ల గ్రామంలో ని రైతులకు మట్టి పరీక్ష మరియు నేల విలువ గురించీ ఎలాంటి ఎరువులు వాడాలో ఎలా భూమి లో వునా పోషకాలు ఎలా ఉపయోగించాలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మ వేంకట రమణారెడ్డి, ఏ ఈ ఓ శ్రీనివాస్ యాదగిరి, రైతులు రమేష్ ,వినయ్,ఎల్లయ్య, శంకర్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..

# ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- బీ.ఎస్. పి.ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష**

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), నవంబరు 9, అక్షరం న్యూస్:** ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా అంటూ సవాల్ విసిరారు బీ.ఎస్. పి.ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష. గురువారం సుల్తానాబాద్ పట్టణం లోని పూసల రోడ్ లో మన ఊరు మన ఉష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీ.ఆర్.ఎస్, కాంగ్రెస్, ప్రభుత్వాల దోపిడీని, ప్రజలకు వివరించారు.తనకు ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని ఇతర పార్టీలకు సవాల్ విసిరారు. బీ.ఎస్. పి అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలిపారు. బహుజన బతుకులు మారాలంటే బహుజన్ సమాజ్ పార్టీ ను గెలిపించాలని ప్రజలను కోరారు.కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ ప్రజల తో మమేకమయ్యారు. అనంతరం పార్టీ లో చేరేందుకు వచ్చిన పలువురు యువకులు, మహిళలను పార్టీ




కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీ.ఎస్. పి జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్, మండల కోశాధికారి అల్లెపు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు తోట మదు బీ.ఎస్. పి నాయకులు పెద్దపల్లి మాజీ జెడ్పిటిసి ఈర్ల కొమురయ్య, పెద్దపల్లి జెడ్పిటిసి బండారి రామ్మూర్తి, సుల్తానాబాద్ మాజీ వార్డ్ మెంబర్లు జువాజ్జి సంపత్, కొండ రజిత, రోహిత్, సంజీవ్, కొలిపాక లత, అల్లేపు శృతి, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 6వ రోజు 12 నామినేషన్ల స్వీకరణ...

**- రామగుండం రిటర్నింగ్ అధికారి... జె.అరుణశ్రీ**

**జ్యోతి నగర్ నవంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** 23-రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం రోజు 12 నామినేషన్లు స్వీకరించినట్లు రామగుండం రిటర్నింగ్ అధికారి(అర్.ఒ.) జె.అరుణశ్రీలి ఒక ప్రకటనలో తెలిపారు. 23- రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్, కాంగ్రెస్ పార్టీ తరుపున, ఎరుకల రాజ నర్సయ్య భహుజన్ సమాజ్ పార్టీ తరుపున,తమ్మెర మన్మోహన్ విద్యార్థుల రాజకీయ పార్టీ తరపున రెండవ నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా పెద్దపల్లి సందీప్,కాంపల్లి రాఘుబాబు,నీరటి శంకర్సొమరపు సత్యనారాయణ,స్వతంత్ర అభ్యర్థి ఎం.డి. షాకీర్ బాయి, శీలం శ్రీనివాస్ భారతీయ స్వదేశీ కాంగ్రెస్పార్టీ తరపున కందుల సంధ్యారాణి భారతీయ జనతా పార్టీ తరపున రెండవ నామినేషన్, కోరు కంటి చందర్ భారతీయ రాష్ట్ర సమితి పార్టీ తరుపున, గొర్రె రమేష్ తెలంగాణ లేబర్ పార్టీ తరుపున, నామినేషన్ లు దాఖలు చేయగా మొత్తంగా ఈ రోజు అధికంగా 12 నామినేషన్ లు స్వీకరించడం జరిగింది. అయితే నలుగురు ఇంతకుముందు నామినేషన్ వేసిన వారే కాదా కొత్తగా 8 మంది నామినేషన్లు వేశారు.














# పెద్దపల్లిలో బీఆర్ఎస్‌దే విజయం.. గులాబీ జెండా పేదలకు అండ

**- నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి**

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 09 అక్షరం న్యూస్:** ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా పెద్దపల్లిలో బీఆర్ఎస్ విజయం ఖాయమని ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు గురువారం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ చీఫ్ విప్ భాను ప్రసాద్ రావు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి ఆర్డిఓ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ దాఖలు చేశారు అనంతరం మాట్లాడుతూ గత పాలకులు స్వప్రయోజనం కోసం పనిచేసే అభివృద్ధిని గాలికి వదిలేసారన్నారు గత తొమ్మిదిన్నర ఏళ్లలో పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందని అన్నారు ముఖ్యమంత్రి కేసిఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో




ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేశారన్నారు రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దళిత బందు బీసీ బందు కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతినెల 3 వేల రూపాయకు అందిస్తామని 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు ఆసరా పింఛన్లను ఐదువేలకు వికలాంగుల పింఛను 6వేలకు రైతుబంధును 16 వేలకు ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామన్నారు.

తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడంతోపాటు ఐదు లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తామన్నారు కాంగ్రెస్ ఎన్ని దొంగ హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని నియోజకవర్గ ప్రజల మరోసారి చేతిలో భంగపాటు తప్పదన్నారు ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు నామినేషన్ పత్రాలను సమర్పించిన వారిలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు లాభం.. ప్రత్యామ్నాయం..

- ఆరుతడి పంటలతో సత్ఫలితాలు
- తక్కువ నీటితో ఎక్కువ సాగు
- వరి కంటే ఇతర పంటలతోనే మెరుగైన ఆదాయం
- పంట మార్పిడితో చీడపీడలకు చెక్
- నేల స్వభావాన్ని బట్టి సాగు చేయాలంటున్న వ్యవసాయ నిపుణులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 09 అక్షర న్యూస్:** వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రస్తుతం కాల్వకు నీటి విడుదల కష్టంగా మారింది. వరి సాగుకు సరిపడా నీళ్లు ప్రాజెక్టులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని వ్యవసాయ శ్యాస్త్రవేత్తలు మరియు నిపుణులు సూచిస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగుతో మంచి ఫలితాలు సాధించవచ్చంటున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కువగా ఎర్ర నేలలు, నల్లరేగడి, ఇసుక నేలలు ఉన్నాయి. అయితే రైతులు తమకు ఉన్న భూమిలో ఆరు తడి పంటల్లో ఏదో ఒకటి మొక్కుబడిగా కాకుండా నేలల రకాలను బట్టి పంట సాగు చేసుకోవడం వల్ల మంచి లాభాలను గడించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరిఖిల్లా మృత్తికా శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ పిల్లి సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఏ నేలల్లో ఏ రకం పంటలు సాగు చేయాలో వివరించారు.

### నేల స్వభావం.. అనువైన పంటలు

నీటి సౌకర్యం కలిగిన ఎర్రనేలల్లో వేరుశనగ, శనగ, ఆముదం, పొద్దుతిరుగుడు, కంది, మినుము, అలసంద, జొన్న, మొక్కజొన్న, కుసుమ, నువ్వుల సాగు అనువైనవి. నీటి సౌకర్యం కలిగిన నల్లరేగడి భూముల్లో శనగ, ఆముదం, పొద్దు తిరుగుడు, మొక్కజొన్న, పెసర, మినుము, నువ్వుల సాగు మంచిది.వర్షాధార ఎర్ర నేలల్లో శనగ, ఉలువలు, జొన్నలు వేసుకోవాలి. వర్షాధార నల్లరేగడి నేలల్లో శనగ, కుసుమ, ఆవాల సాగు ఉత్తమం.

### ఆరుతడి పంటలతో లాభాలు..

ఆరుతది పంటల లాభాలు వివరిస్తూ పంట సాగు ఖర్చు తగ్గుతుంది,పంటల్లో చీడపీడల ఉధృతి తగ్గుతుంది, ఎరువు వినియోగ సామర్థ్యం పెరుగు తుంది,తక్కువ నీటితో అధిక దిగుబడి వస్తుంది. నేలలో భూసారం పెరుగుతుంది, అంతర, మిశ్రమ పంటలకు అనుకూలం.వరి పండించడా నికి ఎకరానికి 1200 మి.మీ. నీరు అవసరం అవుతుంది. ఈ నీటితో ఆరు తడి పంటలను 4-5 ఎకరాల్లో పండించవచ్చు తెలిపారు.

### ప్రత్యామ్నాయ పంటలతో రైతుకు అధిక ఆదాయం..

ప్రస్తుతం బోర్లలో నీరు ఎక్కువగా ఉండక పోవడం మరియు కాలువలకు నీరు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నందున రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడం మేలు. ఆరుతడి పంటల సాగుతో అధిక ఆదాయం పొందవచ్చు. ముఖ్యంగా ఆరుతడిలో ఒకే పంట ను కాకుండా మిశ్రమ సాగు చేయడం ద్వారా రైతుకు నికర ఆదాయం పెరుగుతుంది. వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేయడంతో భూగర్భ జలాలు పోకుండా ఉంటాయి. పప్పు దినుసులు సాగు చేస్తే వాటి మొక్కల వేర్లు గాలిలోని నత్రజనిని స్థిరీకరిం చడంతో భూసారం పెరుగుతుంది. ఉపయోగకర సూక్ష్మజీవుల సంఖ్య సైతం పెరుగుతుంది. నేల స్వభావం, వాతావరణ పరిస్థితులను బట్టి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తే రైతులు ఖర్చులు తగ్గించుకోవడం తోపాటు అధిక లాభాలు పొందవచ్చు.



డా. కిరణ్ పిల్లి,
మృత్తిక శాస్త్రవేత్త,
కృషి విజ్ఞాన కేంద్రం,
రామగిరిఖిల్లా






## జోరందుకున్న కారు ప్రచారం







**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 9/అక్షరంన్యూస్:** ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బి ఆర్ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్ ఎన్నిక ల ప్రచారంలో దూసుకుపోతున్నారు బీ ఆ ర్ ఎస్  నాయకులు కార్యకర్తలు మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలోఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేని ఫెస్టోను వివరిస్తు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జాజాల సురేందర్ ను ఆశీర్వదించి మరో సారి అవకాశం కల్పించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు రెట్టించిన ఉ త్సాహంతో విజయమే లక్ష్యంగా పార్టీ నా యకులు కార్యకర్తలు ప్రచారంలో దూసుకు పోతున్నారు గురువారం మండలంలోని భి క్కనూరు మీసాని పల్లి గ్రామాలతో పాటు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని 6వ 12వ వా ర్డులలో ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభు త్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను బి ఆ ర్.ఎస్ మేనిఫెస్టోను ప్రజలకువివరిస్తున్నా రు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ బీ ఆ ర్ ఎస్ మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి జెడ్పిటిసి ఉషా గౌడ్ నునుగొండ శ్రీనివాస్ ప్యాలాల రాములు గాదె తిరుపతి అల్లం శ్రీను నీలకంఠం పోచయ్య తదితరులు పా ల్గొన్నారు

## కోలాటం ఆడిన పొన్నం





**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 9 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం బొల్లోనిపల్లి గ్రామంలో గురువారం హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ కు గ్రామ ప్రజలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం మహిళలతో కలిసి కోలాటం ఆడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలకు రక్షణ కలుగుతుందని ఆయన అన్నారు.

## సత్తుపల్లిలో  సండ్ర వెంకటవీరయ్య నామినేషన్ దాఖలుకు
## ఎంపీలు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు, బండి పార్థసారథి రెడ్డిలు హాజరు..

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లోకసభ బీఆర్ఎస్ పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు, రాజ్యసభలో తన సహచర సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలతో కలిసి సత్తుపల్లిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నామినేషన్ దాఖలు కార్యక్రమానికి హాజరయ్యారు. అంతకు పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు.ఆ తర్వాత బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర ఎంపీలు రవిచంద్ర, నాగేశ్వరరావు, పార్థసారథి రెడ్డిలతో కలిసి దేవాలయం వద్ద నుంచి వందలాది మంది బీఆర్ఎస్ శ్రేణులు వెంట రాగా పాదయాత్రగా ఎన్నికల అధికారి కార్యాలయానికి చేరుకుని రిటర్నింగ్ ఆఫీసర్ అశోక్ చక్రవర్తికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ ఛైర్మన్ మహేష్,ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఉమా మహేశ్వర రావులు ఉన్నారు.పాదయాత్రలో నియోజకవర్గంలోని అన్ని మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు,సర్పంచులు తదితర ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి ప్రజల చూపు బీఎస్పీ వైపే..

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 9 అక్షరం న్యూస్:** బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష గారి సమక్షంలో పెద్దపల్లి స్వగృహం నందు నేడు జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామం మరియు పెద్దపల్లి పట్టణం 35వ, 19వ వార్డు, నుండి దాదాపు 150 మంది పైగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి బీఎస్పీలో చేరగా వారికి దాసరి ఉష కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం వారు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు బీఎస్పీవైపే ఉన్నారన్నారు. వందల సంఖ్యలో రోజురోజుకు పెద్దపల్లి నలుమూలల నుండి చేరికలు జరుగుతున్నాయని అలాగే గెలుపే దిశగా పెద్దపల్లి లో నీలి జెండా ఎగరవేస్తామన్నారు. పట్టుదలతో ప్రతి ఒక్కరు కృషి చేసి అగ్రవర్ణ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంఛార్జి మొలుమూరు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు రామీల్ల శారద, అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆముదల అరుణ, మహిళా కో కన్వీనర్ కుక్క కమల, బీఎస్పీ నాయకులు మాజీ 12వ వార్డు కౌన్సిలర్ మర్రిపల్లి సతీష్, మామిడిపల్లి కాంతయ్య, బొంకూరి సాగర్, బొంకూరి అన్వేష్, తదితరలు పాల్గొన్నారు.

## బిజెపి టికెట్‌పై ఆశలు..

**- బిఫామ్ లేకుండా బీజేపీ నుండి నామినేషన్ వేసిన కొలిపాక శ్రీనివాస్**




**పెద్దపల్లి టౌన్ నవంబర్ 9 అక్షరం న్యూస్:** నామినేషన్‌ల గడువు దగ్గర పడటంతో బీజేపీ నేతల్లో గుబులు మొదలైంది. ఇప్పటి వరకు టికెట్ ఖరారు కాకపోవడంతో బీజేపీ నేతలు తలలుపట్టుకుంటున్నారు. కానీ కొలిపాక శ్రీనివాస్ గురువారం బీజేపీ పార్టీ నుండి నామినేషన్ వేశారు. బిజెపి నుండి ఇప్పటి వరకు ఒక్కరు కుడా వేయకపోవటం విశేషం. ఇప్పటికే కొలిపాక శ్రీనివాస్ ముదిరాజ్ సామాజిక వర్గం బాసటగా నిలుస్తోంది అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.

## చట్టం ముందు అందరూ సమానులే, ప్రత్యేక మినహాయింపులు ఎవరికీ ఉండవు

**కరీంనగర్ జిల్లా బ్యూరో,09 నవంబర్ (అక్షరం న్యూస్):** కరీంనగర్ లోని ఒక ప్రైవేటు హోటల్ నందు బుధవారంనాడు రాత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చైర్మన్ మరియు మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా ప్రెస్ మీటింగ్ ఏర్పాటు చేసి, ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తీసుకునే ముందస్తు చర్యల్లో భాగంగా చేసేటువంటి బైండ్ ఓవర్ లపైన అవాస్తవలను, అసత్య ప్రచారం చేసి ఎన్నికల నియమాలను ఉల్లంఘించి, ప్రజలను ప్రభావితం చేయడమే కాకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినందుకు గాను కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్ నందు ఎన్నికల ప్రవర్తన నియామావళి ఉల్లంఘనగా గుర్తించి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు అని కార్యాలయం నుంచి జారీ చేసిన సమాచారం లో తెలిపారు.

# నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై పూర్తి స్థాయిలో కొనుగోలు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన ధాన్యం కొనుగోలు**
**- గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2203/- సాధారణ ధాన్యానికి 2183/- మద్దతు ధర చెల్లింపు**
**- రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలి**
**- రైతులు కనీసపు మద్దతు ధర, ఇతర ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1967/ 180042500333 నందు సంప్రదించాలి**
**- వరి పంట మద్దతు ధర గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ - 9 అక్షరం న్యూస్:** జిల్లాలో రైతులు పండించిన నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి వరి పంట మద్దతు ధర గోడ పత్రికను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి జిల్లాలో వానాకాలం (ఖరీఫ్) 2023-24 సీజన్ కు సంబంధించి రైతులు పండించిన ధాన్యాన్ని ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2203 రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి 2183 రూపాయలు ధర నిర్ణయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ పంటకు మద్దతు ధర పొందడానికి నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్త, తాలు, మట్టి పెడ్డలు, రాళ్ల లేకుండా శుభ్రపరచాలని అన్నారు. ధాన్యంలో తేమ 17 శాతం , చెత్త తాలు ఒక శాతం, మట్టి పెడ్డలు, రాళ్ళు ఒక శాతం, చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం 4 శాతం, పూర్తిగా తయారు కాని, ముడుచుకుపోయిన ధాన్యం 3 శాతం, తక్కువ రకముల మిశ్రమం 6 శాతం మించకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పంట తీసుకొని రావాలని కలెక్టర్ కోరారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు తమ ఫోన్ నెంబర్ ను ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతాకు లింక్ చేసి తీసుకుని రావాలని, ధాన్యం విక్రయించే సమయంలో ఓటిపి కోసం సెల్ ఫోన్ తీసుకుని రావాలని , ఆధార్ కార్డు , పట్టాదార్ పాస్ పుస్తకం, బ్యాంక్ ఖాతా పుస్తకం తమ వెంట తీసుకుని రావాలని అన్నారు. రైతులు మద్దతు ధర అంశంలో ఏవైనా సందేహాలు, ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1967/ 180042500333 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష కోట్ల నిర్మాణానికి, లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుంది..?

**- ఓట్ల కోసమే మేడిగడ్డ బ్యారేజీపై తప్పుడు ఆరోపణలు**
**- బ్యారేజీ పిల్లర్ల లీకేజీ పై సాంకేతిక కారణాలు ఉన్నాయి**
**- మాజీ ఐడీసీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి**



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 09 అక్షరం న్యూస్:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే ప్రతిపక్షాలు మొత్తం లక్ష కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపణ చేయడం ఆశ్చర్యంగా ఉందని ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి ధ్వజమెత్తారు. మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిత లక్ష కోట్లు అవినీతి జరిగిందని, ప్రతిపక్షాలు గోల చేస్తున్నాయని పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ల కొంగుబాటుపై ప్రతిపక్షాలు కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఎన్నికల ముందు ప్రజల ఓట్లు దండుకోవడానికి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలంగాణ మాజీ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు లికేజి అయినయని లక్ష కోట్లు వ్యయం వృధా అయిందని, దోచుకున్నారని, ప్రతిపక్షాలు మాట్లాడడం సరే అయింది కాదని ప్రాజెక్టు నిర్మాణం చేపట్టే ముందు చాలా నియమ నిబంధనలతో అనుమతి తీసుకోవాల్సి వస్తుందని కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చేముందు సి డబ్ల్యు సి. ఎన్ డి ఏ, ఎస్ ఏ ఎన్ డి, క్వాలిటీ కంట్రోల్ అథారిటీ చే ఈ మూడు కమిటీలు నిర్ణయించిన తర్వాతే జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన (ఎల్ ఎన్ టి )సంస్థ తో నిర్మాణం చేపట్టడం జరిగిందని, కేంద్ర పరిశీలన అధికారులు కేవలం రెండు రోజులు పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చారని. అంత పెద్ద ప్రాజెక్టుపై రెండు రోజులు ఎలా పరిశీలన జరుగుతుందని అన్నారు. బ్యారేజీ పిల్లర్లు కుంగడం పై పలు కారణాలు ఉండొచ్చు.గోదావరి నది ఒడ్డున నిర్మాణం, భూగర్భం నుండి సింగరేణి సంస్థ చేపట్టే బొగ్గు లో ప్రాంతం నుండి తీయడం వల్ల కొంత లోపం 60 సంవత్సరాల నుండి లేని వర్షాలు ఈ సంవత్సరం పడడంతో దానికి కూడా కారణం కావచ్చు అని అన్నారు. 80 సంవత్సరాల క్రితం స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ కాలం నాడు కృష్ణా నదిపై ప్రకాశం బ్యారేజీ నిర్మాణం చేపట్టిన సమయంలో కూడా.రెండు పిల్లర్లు కుంగిదే అప్పటి ఇంజనీర్లు సరి చేశారు. ఆ కాలంలో సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడంతో బయటకు రాలేదు. 1963 లో అప్పటి భారత తొలి ప్రధానమంత్రి జవహార్ లాల్ నెహ్రూ చే శంకుస్థాపన చేసిన ఎస్సార్ ఎస్పి ప్రాజెక్టు చేపట్టి 120 టిఎంసి నేటి ప్రాజెక్టు తెస్తే 2004లో తెలంగాణ ప్రభుత్వంలో రెండు విడుతల నీరు ఇవ్వని ప్రభుత్వం నీటి జలాశయం తగ్గడంతో 50 టి ఎం సి నీటిని నిలో ఉంచి రైతులకు అందించారని. అదేవిధంగా 1955లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేపడితే,దమూడు సంవత్సరాలలో 300 ల టి ఎం సి ల భూగర్భ నీటిని పంపామని,అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పెద్దపల్లి జిల్లాలో ఉన్నందున అప్పటి మాజీ ఐడిసి చైర్మన్ గా ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలో నిజం లేదని ఎన్నికల ముందు అవకాశం అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ బిజెపి పార్టీలు ప్రజల నమ్మించి ఓట్లు దండుకోవడానికి ఒక అవకాశం ఉపయోగించుకొని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. విశ్రాంత ఇంజనీర్ తో మీకు నచ్చిన వారిని తీసుకొస్తే నేను కూడా ఉంటాను అని అందరి సమక్షంలో పర్యవేక్షిస్తే పరిష్కారం తెలుస్తదని అన్నారు. ప్రజలు ఎవరు కూడా నమ్మొద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తెలంగాణ తెలంగాణ ఉద్యమకారులు పడాల సతీష్ గౌడ్, తారపల్లి సర్పంచ్ బైరం రమేష్, కుమారస్వామి, రమేష్ మోర్త. తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో నామినేషన్ వేసిన కేకే..

**- జరగబోయే ఎన్నికల్లో 'మనీ' 'మద్యం ' పంచమని ప్రమాణం చేద్దాం**

**- కేటీఆర్‌కు సవాల్ విసిరిన కేకే**




**రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్-09(అక్షరం న్యూస్):** సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థిగా కేకే మహేందర్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఆర్డీవో కార్యాలయంలో గురువారం నామినేషన్ వేశారు అనంతరం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కేసీఆర్ మాటలు కోటలు దాటుతున్నాయని చేతలు తంగేళ్లు దాటడం లేదన్నారు ఈ ప్రాంతానికి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదని అన్నింటిని వారి స్వార్థం కోసం నెరవేర్చుకున్నారన్నారు. ప్రపంచంలో అతిపెద్ద గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాలేశ్వరం నాలుగు సంవత్సరాలు కాకముందే వాళ్ల అవినీతికి నిదర్శనంగా నిలబడిందన్నారు మేడిగడ్డ బ్యారేజ్ తో పాటు అన్నారం కానీ సుందిళ్ల కానీ నేడు బుంగలు పడుతున్నాయని అన్నారు తెలంగాణ ప్రజలు కష్టపడి కట్టిన పన్నులు లక్ష కోట్లను నీళ్లలో ధారపోశారన్నారు నిరుద్యోగ యువతకు ఏ ఒక్క ఉద్యోగం ఇచ్చిన పాపాన పోలేదని, సబ్బండ వర్గాలైన కార్మికులు గాని, కర్షకులు కానీ, రైతులు కానీ విద్యార్థులు కానీ నిరుద్యోగులు కానీ, ప్రతి ఒక్కరు నేడు అసంతృప్తి తో ఉన్నారని ,నిరుద్యోగులంతా టిఆర్ఎస్ పార్టీని తరిమికొడదామని అంటున్నారన్నారు. నేడు సిరిసిల్ల ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని సోనియాగాంధీ రుణం తీర్చుకుంటామని సిరిసిల్ల ప్రాంతమే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్ర లో ప్రజలు ముందుకు వస్తున్నారు అన్నారు. సిరిసిల్లలో ఉన్న పద్మశాలీలకు పట్టించుకోవడం లేదని, కేవలం బతుకమ్మ చీరల పేరిట మూడు నెలలు పని కల్పించి మిగతా రోజులు ఖాళీగా ఉంటున్నారని 33 వేల పవర్ లుమ్స్ నేడు 18 వేలకు ఎందుకు పడిపోయింది అన్నారు సిరిసిల్ల మొత్తం ల్యాండ్, సాండ్, బతుకమ్మ చీరల మాఫియా, ఉందని ఇటీవల మాదకద్రవ్యం కూడా మొదలైంది అన్నారు .నేడు సిరిసిల్ల పట్టణంలో అత్యధికంగా మాదక ద్రవ్యం పట్టుబడుతుండం దీనికి నిదర్శనం అన్నారు. నిరుద్యోగులు, ఉద్యోగాలు రాక నిరాశ నిస్పృహలకు లోనై మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డారన్నారు.బదులు బంద్ చేసి బార్ల ను తెరిచారని మండిపడ్డారు కేటీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే మాట మీద నిలబడి వారైతే అంబేద్కర్ సాక్షిగా ..నేతన్నల సాక్షిగా.. అమరవీరుల సాక్షిగా.. జరిగే ఎన్నికల్లో



మద్యం పంచనని డబ్బులు పంచమని ప్రమాణం చేద్దామని సవాల్ విసిరారు ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉన్నట్లయితే మీరు చేసిన అభివృద్ధిపై నమ్మకం ఉన్నట్లయితే ఈ విజ్ఞప్తి స్వీకరించాలని కోరారు.

# సరిహద్దు చెక్ పోస్ట్‌ల వద్ద పక్కాగా తనిఖీలు చేపట్టాలి

**- ఎన్నికల పోలీస్ పరిశీలకులు వినిత సాహు ఐపీఎస్**

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా బ్యూరో/ నవంబర్ 9 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెకోపోస్టుల్లో వాహనాల తనిఖీలు పక్కాగా చేపట్టాలని రాజన్న సిరిసిల్ల ఎన్నికల పోలీస్ పరిశీలకులు వినిత సాహు ఐపీఎస్ అధికారుల కు సూచించారు. గురువారం రోజున జిల్లెళ్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్ లను పరిశీలించి, స్టాటిక్ సర్వే లెన్స్ బృందాలకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలను పారదర్శకం గా నిర్వహించేందుకు నగదు, బంగారం, ఇతరత్రా కానుకల పంపిణీ చేసే అవకాశం ఉన్నందున ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. తనిఖీల ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలన్నారు. ఎన్నికలు సజావుగా



నిర్వహించేందుకు ఫ్లయింగ్స్క్వాడ్, స్టాటిస్టికల్ అకౌంటింగ్, వీడియో సర్వేలెన్స్, వ్యయ పరిశీలకుల బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు లేకుండా భారీ ఎత్తున నగదు, బంగారం వంటివి తరలిస్తే వెంటనే సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించాలన్నారు. సీజ్ చేసిన వస్తువులకు వివరాలు కూడిన రశీదులను అందజేయాలన్నారు. ఈ తనికిల్లో ఆర్.ఎస్.ఐ జునైద్,చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

## సిరిసిల్లలో గల్ఫ్ కార్మికుల తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన జిడబ్ల్యుఎసి అధ్యక్షులు కృష్ణ దొనికెని



**రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/నవంబర్9 (అక్షరం న్యూస్):** సిరిసిల్లలో జిడబ్ల్యు ఏసి సైనికులు మరియు గల్ఫ్ కార్మిక కుటుంబాలతో కలిసి అమరవీట్ల స్థూపం నుండి ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేసిన దొరికిన కృష్ణ,అనంతరం వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో వేల కోట్ల రూపాయల విదేశీ మరకద్రవ్యం కేసీఆర్ ప్రభుత్వానికి అందించిన గల్ఫ్ కార్మికులు,వారి సంక్షేమం కోసం 500 కోట్ల బడ్జెట్ పెట్టి తెలంగాణ ఎన్ఆర్ఐ పాలసితో కూడిన గల్ఫ్ బోర్డును ఎర్పాటు చేసి మా గల్ఫ్ కార్మికుల సంక్షేమం పై దృష్టి పెట్టలని ఎన్నీ సార్లు వినతిపత్రాలు ఇచ్చిన పట్టించుకొలేదని అందుకే తెలంగాణ లో ఒక కోటికి పైగా ఉన్న ఓటు యొక్క సత్తా,సిరిసిల్ల లో ఉన్న1లక్షకు పైగా ఉన్న గల్ఫ్ కార్మికుల ఓటు పవర్ ను ఈ ఎలక్షన్లలో చూపించబోతున్నట్టు ఈ సందర్భంగా మీడియా తో తెలిపారు.గల్ఫ్ లో తెలిసి తెలియక మరియు తప్పులు చెయ్యకపోయినా వందలాది తెలంగాణ బిడ్డలు జైళ్ళలో మగ్గుతున్న విషయం తెలిసిన ఒకరిద్దరికే సహాయం అందించరని గల్ఫ్ సంక్షేమం విషయంలో ఒక రూపాయి ఖర్చు పెట్టని కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా చేస్తామని ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మా గల్ఫ్ కార్మికుల సత్తా చూపిస్తామని అన్నారు నామినేషన్ కార్యక్రమానికి తెలంగాణ లోని వివిధ జిల్లాల నుండి GWAC సభ్యులు మరియు గల్ఫ్ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సింహం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

**- ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా సురేష్ నామినేషన్ దాఖలు**



**రాజన్నసిరిసిల్ల బ్యూరో/ నవంబర్ 9 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల నియోజక వర్గ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా సురేష్ నామినేషన్ వేయడం జరిగింది.అనంతరం సురేష్ మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గ బిడ్డగా నేను నామినేషన్ వేయడం జరిగిందన్నారు.యువతకు అవకాశం కల్పించండన్నారు.ఇంకా ఎన్ని ఏళ్ళు మీ పరిపాలన సిరిసిల్ల నియోజకవర్గ బిడ్డగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే వ్యక్తిగా నాకు అవకాశం ఇవ్వండి అన్నారు.స్థానికంగా నాయకత్వం కోసం,మార్పుకోరు కొని స్థానికంగా ఉండే నాకు సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు.

# వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విశ్రాంతి ఐపీస్ సుడిగాలి పర్యటన

**వరంగల్ జిల్లా /ఐనవోలు మండలం /అక్షరం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గం లోని ఐనవోలు మండలం లోని కక్కిర్యలపల్లి గ్రామంలో రోడ్ షోలో గ్రామ అధ్యక్షులు పైండ్ల సంపత్ ఆధ్వర్యంలో ఈ రోజు ముఖ్య అతిథిగా విచ్చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కే.ఆర్ నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కే.ఆర్ నాగరాజు అన్నాడు. కక్కిర్యలపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే మా బ్రతుకులు బాగుపడతాయని ఆశించిన ప్రజలకు నిరాశ ఎదురైందని ముఖ్యంగా నిధులు నియామకాలు నీళ్లతో ఏర్పడిన తెలంగాణలో తెలంగాణ యువతకు నిరాశ ఎదురయిందన్నాడు. కేవలం ముఖ్యమంత్రి కుటుంబం తప్ప తెలంగాణ ప్రజలు ఏమాత్రం బాగుపడలేదు అన్నాడు , స్థానికేతరుడైన ఆరూరి రమేష్ ను ఈ ప్రాంత ప్రజలు రెండు పర్యాయాలు శాసనసభ్యులు గా ఎన్నుకుంటే ఆయన అన్ని



మండలాలలో గెస్ట్ హౌస్ కట్టుకున్నడు తప్ప వర్ధన్నపేట ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నాడు ప్రజలకు సేవ చేయాల్సిన ఎమ్మెల్యే రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మునిగితేలుతూ అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించాడు ఈసారి ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి శంకరగిరి మాన్యాలు పంపించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని నాగరాజ గారు అన్నాడు. అన్ని రంగాల్లో విఫలమైన ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ఇదే సరైన సమయం అని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు మీద ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశాడు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారంగా ఆరు గ్యారెంటీలు ఎన్నికల మేనిఫెస్టోను తప్పకుండా అమలు చేసి తీరుతామని అన్నాడు. అనంతరం కక్కిరయలపల్లి గ్రామం నుండి భారీగా అధికార పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరిగాయి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, యువకులు, ప్రజాప్రతినిధులు, మహిళా సోదరీమణులు, పాత్రికేయ మిత్రులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్, వార్డ్ మేంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్




**ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 9 అక్షరం న్యూస్ :** బహుజన సమాజ్ పార్టీ ఖమ్మం నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా అయితగాని శ్రీనివాస్ గౌడ్ గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఆదర్శ సురభి కి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జనరల్ స్థానాలైనా ఖమ్మం మరియు పాలేరు స్థానాలకు బీసీ అభ్యర్థులు నిలబెట్టడం జరిగిందిఅని అన్నారు. కావున ఆయా నియోజకవర్గాల్లో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు మరియు అగ్రవర్ణ పేదలు కలిసి ఈసారి బహుజన సమాజ్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గోళ్ళపాడులో గడప గడపకు కాంగ్రెస్..



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 9 అక్షరం న్యూస్ :** గోళ్లపాడు గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాకాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారెంటీలు ప్రజలకు వివరిస్తూ, రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన నడుస్తుందని కెసిఆర్ గద్దె దించే సమయం ఆసన్నమైందని అన్నారు. పాలేరులో కాంగ్రెస్ జెండా ఎగరేయటమే తమ లక్ష్యం అన్నారు. శ్రీనివాస్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి మాజీ సర్పంచ్ మద్ది వీరారెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## షాపులు బంద్ చేయిస్తే కాంగ్రెస్ గెలుపు ఆగుతుందా:తుమ్మల



**ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 9 / అక్షరం న్యూస్ :** గాంధీ నడియాడిన ప్రాంతంలోదఅప్రజాస్వామికంగా బెదిరించి షాపులు బంద్ చేయాలని బెదిరిస్తే కాంగ్రెస్ గెలుపు ఆగుతుందా అంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం ఉదయం గాంధీచౌక్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ షాపులు మూసేస్తే బాక్సులు మూసుకోవు. మీ బటన్ఆగవు చేతి గుర్తుపై మీరు అనుకున్న దానికంటే ఎక్కువ నొక్కుతారని హెచ్చరించారు. స్వాతంత్ర్య పోరాటంలో ఖమ్మం గాంధీచౌక్ ప్రాంతంలో గాంధీ అహింసా పోరాటం గురించి చైతన్యం చేశారు. గాంధీ నడియాడిన ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ర్యాలీ వస్తుందని అధికార పార్టీ నేతలు అప్రజాస్వామికంగా వ్యాపారులు బంద్ చేయమని బెదిరించారని అన్నారు. తాను ఏనాడు చాంబర్ ఆఫ్ కామర్స్‌లో, వ్యాపారంలో వేలు పెట్టలేదని గుర్తు చేశారు. తలుపులు మూసుకుని ఎన్నాళ్లు బతుకుతారు. భయపెట్టి గెలవాలని మాధం పట్టిన నేతలను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. తుమ్మల, ఫలానా వారిని బెదిరించారని నిరూపిస్తే మహాత్మ గాంధీ సాక్షిగా రాజకీయాల నుంచి వైదొలుగుతానని సవాల్ చేశారు.మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, జావిద్, బాలగంగాధర్ తిలక్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపుకై పాలకుర్తికి పయనమైన యాసారపు కృష్ణ దళం..

**- పాలకుర్తిలో గెలిచేది కాంగ్రెస్సే,యాసారపు కృష్ణ..**



**మహబూబాబాద్/ పెద్ద వంగర/ నవంబర్09/ అక్షరం న్యూస్:** మండలంలోని చిన్న వంగర గ్రామం యాసరపు కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఎంఎల్ ఏ అభ్యర్థిగా యశస్విని రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న క్రమంలో పాలకుర్తి కాంగ్రెస్ నాయకులలో నూతన ఉత్సాహం గెలుపే లక్ష్యంగా భారీ ఎత్తున ప్రజలు కార్యకర్తలు పయనమయ్యారు. ఈ సందర్భంగా యాసారపు కృష్ణ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఎందరో అమరవీరుల త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణ నేడు ఒక కుటుంబానికె పరిమితమైంది. అని బిఆర్ఎస్ పాలనలో కమిషన్లు,అక్రమాలు, అన్యాయాలు,మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పాలకుర్తి నియోజకవర్గంలొ ఎర్రబెలి దయాకర్ రావు చేసింది ఏమీ లేదని, ఝాన్సీ యశస్విని రెడ్డి వల్లనే పాలకుర్తి నియోజకవర్గం అభి వృద్ధి సాధ్యమవుతుందని,తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేసి కాంగ్రెస్ గెలుపులో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెట్టు నగేష్, యాసారపురవి, పబ్బతిసంతోష్ తొగరు హరీష్ బొల్లు మహేష్, బొమ్మెర ప్రవీణ్, జలగం మహేందర్, వెంకటేష్ ,కొమ్ము మురళి, రమేష్, వినయ్, బొమ్మర అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బూర్జవా పార్టీలకు సిపిఎం ముల్లకర్ర..

**- బివి రాఘవులు**



**ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 9 అక్షరం న్యూస్ :** అవకాశవాద పార్టీలకు కాకుండా సిపిఎం కు వేసే ప్రతి ఓటు ఆయుధమని, మిగతా పార్టీలకు వేసే ఓటు బేరమని సిపిఎం పార్టీ పులిబిర సభ్యులు బివి రాఘవులు అన్నారు. సిపిఎం కి వేసే ఓటుపోరాటానికి, రెండో ఓటు అవకాశవాద పార్టీలను కడిగిపారేసేందుకు అన్నారు. వామపక్షాల అవసరం ఏంటో రుజువు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బూర్జవ పార్టీలకు సిపిఎం ముళ్ళు కర్ర అన్నారు. అవకాశవాద పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు.ఖమ్మం పాలేరు సిపిఎం అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా స్థానిక పెవిలియన్ గ్రౌండ్, లో గురువారం నిర్వహించిన బహిరంగ సభలో రాఘవులు మాట్లాడుతూ నీటి వనరుల కోసం పాదయాత్ర చేసిన ఘనత సిపిఎం అభ్యర్థులకే ఉందన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాటం చేసింది కూడా తమ పార్టీ అభ్యర్థులేనన్నారు. డబ్బు సంపాదించుకొని, ఆ డబ్బులను ఏమి చేసుకోవాలో అర్థం కాకుండా ఓట్లు కొనుగోలు చేసి వాళ్లని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రాన్ని దేశాన్ని రక్షించుకోవాలంటే టిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి లను ఓడించాలన్నారు. రాజకీయలను ఉద్యమ రాజకీయాలగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ శాసనసభలో కమ్యూనిస్టులు లేని లోపం కనిపిస్తుందన్నారు. ఒక కమ్యూనిస్టు ఉన్న ఆ శాసనసభ రూపురేఖలు మారిపోతాయన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ తరపున ఇప్పుడు పోటీ చేసే వాళ్ళు గతంలో ఎక్కడున్నారు, రేపు ఏ పార్టీలో ఉంటారో వాళ్లకైనా తెలుసా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సిపిఎం పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థన గెలిపిస్తే సమస్త హక్కుల కోసం పోరాడే వాళ్ళముగా ఉంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హ్యాండ్ పార్టీ కాదు హ్యాండ్ ఇచ్చే పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, ఖమ్మం వైరా సత్తుపల్లి అభ్యర్థులు ఎర్ర శ్రీకాంత్ భూక్యవీరభద్రం,మాచర్ల భారతి జిల్లా కార్యవర్గ సభ్యులు బుగ్గ వీటి సరళ, బండి రమేష్,బొంతు రాంబాబు,నవీన్ రెడ్డి, ప్రతాపనేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పంట కాల్వలను మురికిగా చేసిన వాడికి ఓటు వేస్తారా? మురికి కాల్వను నందనవనంగా చేసిన వాడికి ఓటు వేస్తారా?

**- పువ్వాడ....**

**ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 9 అక్షరం న్యూస్ :** ఖమ్మం నగరంలో త్రీ టౌన్ ప్రాంతంలోని ఒకప్పటి పంట కాల్వ అయిన గోళ్లపాడు ఛానల్ ను మురికి కూపంలా మార్చిన వాడికి ఓటు వేస్తారా లేక ఆ గోళ్లపాడు ఛానల్ మురుగును శుభ్రం చేసి అభివృద్ది చేసి నందనవనంగా మార్చిన నాకు ఓటు వేస్తారా అని ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. నగరంలోని త్రీ టౌన్ లోని 28వ డివిజన్ కొప్పెర నర్సింహా రావు, ధాడాల రఘు అధ్వర్యంలో జరిగిన ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగరంలో దాదాపు 11 కిలోమీటర్ల మేర మురుగు పారుతున్న గోళ్లపాడు ఛానల్ అభివృద్ధి ఉరికనే జరగలేదని, సైకిల్ పై నిత్యం తిరుగుతూ రూ.100 కోట్ల నిధులు తెచ్చుకుని నిరంతర పర్యవేక్షణ చేయడం వల్లే బాగు పడింది అని అన్నారు.అధికారులకు సిబ్బంది ని వెంట పెట్టుకుని ఐదేళ్లు శ్రమ పడి కష్టం చేస్తే ఖమ్మం నేడు సుందరీకరణ అయింది అని, రాత్రికి రాత్రి జరిగింది కాదన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ తీసుకురావడం ద్వారా నేడు దోమలు, పందుకు, ఇతర కీటకాల బెడద నుండి విముక్తి పొంది త్రీ టౌన్ ప్రాంత ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు.ఇంత కష్టపడి రేయింబగలు శ్రమించి అభివృద్ధి చేస్తే ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి వచ్చి ఇదంత నేనే అభివృద్ధి చేశానని చెప్తున్నారు.. ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు. ఇక్కడ నేను మంత్రి గా ఉంటే ఆయన వచ్చి సిగ్గు లేకుండా నేనే అభివృద్ధి చేసా అని ఎలా చెప్తున్నడో అర్ధం కట్లేదన్నారు. నీళ్ళు పారే కాల్వను మురికి కాల్వ గా మార్చింది తుమ్మల.. ఇప్పుడు కొత్తగా అభివృద్ధి చేసింది నేను అని అంటున్నాడు.. ఆయన మాట్లాడేది చూస్తుంటే మతి భ్రమించింది అని అనిపిస్తుంది.. ఈ సమావేశంలో నియోజకవర్గాల ఎన్నికల సమన్వయకర్త ఆర్ జె సి కృష్ణ, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మెంతుల శ్రీశైలం, యర్రా అప్పారావు, అమరగాని వెంకన్న, ధనాల కొండయ్య పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ బిజెపికి ఎదురు దెబ్బ..

**- ఖాళీ అవుతున్న గ్రామాలకు గ్రామాలు అన్ని దారులు కాంగ్రెస్ వైపుకే**

**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 09 (అక్షరం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు బిరుదు రాజమల్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య ఆధ్వర్యంలో అంతేనా కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు సమక్షంలో పార్టీలో చేరారు గురువారం ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ పార్టీల నాయకులు కోట సత్యనారాయణ రెడ్డి. నీటి సంఘం మాజీ చైర్మన్. అదేవిధంగా , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కందుల సదాశివ్ రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ అదేవిధంగా, వీర్ల రవీందర్ మాజీ నీటి సంఘం చైర్మన్ బీజేపీ. కందునూరి సురేందర్. మాజీ వార్డు సభ్యులు. ,మ్యాక శ్రీనివాస్ మాజీ వార్డు సభ్యులు, గాండ్ల సత్యనారాయణ. మాజీ వార్డు సభ్యులు. కలవేని శ్రీధర్, ప్రసాద్, శ్రీనివాస్, అశోక్, రామయ్య, శ్రీనివాస్, రాజ్ వీర్, శ్రీనివాస్, జంపన్న, కుమార్, కాల్వఈశ్వర్, మల్లయ్య,మధుకర్, రాకేష్, మొండయ్య,గణేష్, సోను, వినయ్, రాజేశం, రాజయ్య, కుమార్, ఐలయ్య, సురేష్, చంద్రయ్య, శంకరయ్య, కనుకయ్య, కొట్టె కనుకయ్య, రాజయ్య, తిరుమల్, కనుకయ్య, రాజయ్య, నగేష్, లక్ష్మిరాజ్యం, సమ్మయ్య, రాజయ్య, ఈసుబు,కుమార్, ప్రసాద్,



సాయికుమార్, వెంకటేష్,అజయ్, వంశీ, స్వస్తీక్, రేవంత్, వెంకటేష్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, వెంకటయ్య తో పాటు పలువురు.... గుండ్లపల్లి గ్రామానికి చెందిన్నబిఆర్ఎస్ పార్టీ నాయకులు వేల్పుల శ్రీనివాస్ ఉపసర్పంచ్ అదేవిధంగా మడక గ్రామానికి చెందిన్నబహుజన సమాజ్ పార్టీ పార్టీ నాయకులు నేదూరి రాజయ్య. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు. నేదురి రాజు, భరత్, రాకేష్, ఉమాశంకర్, సంపత్ తో పాటు పలువురు... పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరామణ రావు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికి ఈ నెల 30 న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యులు బిరుదు రాజమల్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్సులో వచ్చి నామినేషన్ వేసిన కొత్త ప్రభాకర్ రెడ్డి..

**దుబ్బాక/సిద్దిపేట,నవంబర్ 09(అక్షరం న్యూస్):** మెదక్ ఎంపీ, దుబ్బాక నియోకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కత్తిపోటుకు గురైన ప్రభాకర్ రెడ్డి ప్రస్తుతం యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే,నామినేషన్ నేపథ్యంలో నేరుగా ఆసుపత్రి నుంచి దుబ్బాక చేరుకున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అంబులెన్సులో దుబ్బాక చేరుకున్న కొత్త ప్రభాకర్ రెడ్డి, అనంతరం వీల్ చైర్‌లో దుబ్బాక ఆర్వో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఇక అంతకు ముందు కొత్త ప్రభాకర్ రెడ్డి సతీమణి మంజులత స్థానికంగా ఉన్న ఆలయాల్లో పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి హరీశ్ రావు, పార్టీ నాయకులు హాజరయ్యారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఇదిలా ఉంటే అక్టోబర్ 30వ తేదీన దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. చెప్యాల గ్రామానికి చెందిన గటాని రాజు అనే వ్యక్తి మెదక్ ఎంపీని ప్రభాకర్ రెడ్డిని పొత్తికడుపులో పొడిచాడు. దీంతో వెంటనే అలర్ట్ అయిన పోలీసులు, కార్యకర్తలు కొత్త ప్రభాకర్ రెడ్డిని వెంటనే గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడి నుంచి సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తీసుకెళ్లారు. సమయానికి ఆసుపత్రికి వెళ్లడంతో కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రమాదం నుంచి బయటపడ్డారు. ప్రస్తుతం కొత్త ప్రభాకర్ రెడ్డి ఆరోగ్యం మెరుగైనట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**50 వేల మెజారిటీతో గెలుపు ఖాయం..**

కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్న మంత్రి హరీశ్ రావు దుబ్బాకలో బీఆర్ఎస్ కచ్చితంగా 50 వేల మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ జనాన్ని చూస్తే ప్రతిపక్షాల గుండెలు పేలిపోతాయన్నారు. కుట్ర వల్ల కత్తి పోటు గురై ప్రభాకర్ అన్న ఆసుపత్రిలో చికిత్స పొందారన్న మంత్రి హరీష్.. ప్రభాకర్ అన్న మంచి వ్యక్తని కొంత మంది రెచ్చ గొట్టి దాడి చేయించారని ఆరోపించారు. 4 గంటలు ఆపరేషన్ చేసిన ప్రాణం కాపాడారని, అమానుషంగా దుర్మార్గంగా కత్తితో దాడి చేశారన్నారు.



ఒక్కొక్కరు ఒక్కో ప్రభాకర్ రెడ్డి కావాలని పిలుపునిచ్చిన హరీష్.. ప్రతిపక్షాలు దుర్మార్గంగా మాట్లాడటం బాధాకరమన్నారు. చావు బతుకుల్లో ఉంటే మానవత్వం లేకుండా మాట్లాడుతున్నారని, అలాంటి వారికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. మనిషికి ఎన్నికలుగా అభివర్ణించిన మంత్రి హరీష్ రావు.. గత ఎన్నికల్లో రైలు, టెక్స్ టైల్ పార్క్, రైతులకు ఎడ్లు, రెవెన్యూ ఆఫీస్, మంగళ సూత్రం, ఆసుపత్రి, కాలేజీ, ఉద్యోగాలు ఇస్తా అని చెప్పారని, ఇందులో ఏవి రాలేవని గుర్తు చేశారు. దుబ్బాక ప్రజలు ఇమానాలు, ప్రమాణాలు నమ్మి మోసపోయారన్న మంత్రి హరీష్ రావు.. నూరు అబద్ధాలు ఆడి స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచాడరని ఆరోపించారు. కేసీఆర్ కు దుబ్బాక అంటే ఎంతో ప్రేమ అని హరీష్ తెలిపారు. కేసీఆర్ ప్రతిపాదించిన ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని హరీష్ ప్రజలను కోరారు.

# ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన సీనియర్ ఐ ఏఎస్ అధికారి కమల్ కిశోర్

**- స్వాగతం పలికిన జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక..**

**భద్రాద్రిజిల్లా /కొత్తగూడెం/నవంబర్ 9/అక్షరం న్యూస్ :** కొత్తగూడెం నియోజక వర్గానికి ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన సీనియర్ ఐ ఏ ఎస్ అధికారి కమల్ కిశోర్ గురువారం రాత్రి జిల్లాకు చేరుకున్నారు. సింగరేణి విశ్రాంతి భవనానికి చేరుకున్న ఆయనకు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల మొక్కను అందించి స్వాగతం పలికారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి డా ప్రియాంకను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ శిరీష, డిఎస్పీ రెహమాన్, లైజన్ అధికారి జినుగు మరియన్న, తహసీల్దార్లు పుల్లయ్య, కృష్ణ ప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యలు సత్వరం పరిష్కరించాలి: చైర్మన్



**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 09(అక్షరం న్యూస్ ):** ఓదెల మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో గురువారం నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల పరిష్కార సదస్సులో ఆపరేషన్ సబ్ డివిజన్, కాల్వ శ్రీరాంపూర్ ఇందులో భాగంగా వినియోగదారుల సమస్యల పరిష్కారం కొరకు ఏర్పాటు చేసిన సదస్కు వచ్చిన చైర్మన్ ఎన్ వి వేణుగోపాల చారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సదస్సులో విద్యుత్ వినియోగదారులు పాల్గొని పొలాల్లో మధ్యలో ఉన్న ట్రాన్స్ఫార్మర్లు తీసి రహదాల గుండా వెయ్యాలని లూజ్ పోల్స్ వెయ్యాలని ఇండ్లపై లెవెన్ కె.వి, ఎల్టి లైవ్ వైర్లను తొలగించాలని పలు సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని విద్యుత్ వినియోగదారులు దరఖాస్తులు చేసుకున్నాను ఈ సందర్భంగా ఫోరం చైర్మన్ ఎన్ వి.వేణుగోపాల చారి మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యలు చాలా తక్కువ ఉన్నాయని అప్లికేషన్ పెట్టిన వినియోగదారులు సత్వర%శీ% డబ్బులు చెల్లించగానే ఆలస్యం చేయకుండా వీటి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సుదర్శన్ డి ఈ తిరుపతి ఫైనాన్షియల్ నెంబర్ ఆర్ చరణ్ దాస్ ఇండిపెండెంట్ నెంబర్ ఎన్ నరేందర్ ఏఈలు మోహన్ నాయక్ రాజమల్లు శ్రీనివాస్ లతోపాటు విద్యుత్ సిబ్బంది వినియోగదారులు పాల్గొన్నారు.

## భగ్గుమన్న సిపిఐ..

- **కాంగ్రెస్‌పై మండిపడ్డ కమ్యూనిస్టులు**
- **కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరు సరికాదు**
- **సిపిఐ పార్టీ రైతు సంఘం కన్వీనర్ కాంతల శ్రీనివాస్ రెడ్డి**



**కరీంనగర్/ చిగురుమామిడి/ నవంబర్ 09(అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదని చిగురుమామిడి మండల సిపిఐ పార్టీ రైతు సంఘం కన్వీనర్ కాంతల శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సిపిఐ పార్టీ కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుందని స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ కమ్యూనిస్టులను ప్రలోభాలకు గురిచేస్తూ, మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడాన్ని పూర్తిగా తప్పుపట్టారు. హుస్నాబాద్ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ కు సిపిఐ అధిష్టానం సంపూర్ణ మద్దతు తెలిపిందని పేర్కొన్నారు. కానీ పొన్నం ప్రభాకర్ వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని, కమ్యూనిస్టుల మనోభావాలు దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ పార్టీ నడుచుకుంటుందని, దీంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ కు మద్దతు ఇచ్చే అంశం పునరాలోచించుకోవలసి వస్తుందని అన్నారు. ఇటీవల చిగురుమామిడి, కోహెడ, అక్కన్నపేట మండలాలకు చెందిన పలువురు సిపిఐ నాయకులను కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకున్నారని స్పష్టం చేశారు. మద్దతు ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఏక పక్షాన ఆలోచిస్తుందని, క్షేత్రస్థాయిలో జరిగే చేరికల విషయాన్ని పొన్నం ప్రభాకర్ ప్రోత్సహించడం ద్వారా కాంగ్రెస్ నాయకుల్లో అత్యుత్సాహం పెరుగుతుందన్నారు. ఇదిలా ఉండగా సిపిఐ నాయకత్వం తీవ్ర ఆగ్రహంలో ఉందని, పొత్తు ధర్మం పాటించకుండా కాంగ్రెస్ నాయకులు ప్రవర్తించే తీరు పట్ల సిపిఐ పార్టీ శ్రేణులు నియోజవర్గ స్థాయిలో మద్దతు ఇచ్చేది లేదని నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.